




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 11 అక్టోబర్ 2025


## అనుమతులకు మించి ..

# భూగర్భ జలాల దోపిడి



### అధికారుల కళ్లముందే అక్రమ దందా

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ శివారులో భూగర్భ జలాల దోపిడి బహిరంగ రహస్యమైంది. నియమాలు, అనుమతులు అన్నవి పక్కనపెట్టి రోజూ లక్షల లీటర్ల నీటిని ట్యాంకర్ల ద్వారా తరలించే అక్రమ నీటి వ్యాపారం జోరందుకుంది. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వల్ల మల్లేపల్లి పరిసర ప్రాంతాల్లో వాటర్ మాఫియా పుట్టుకొచ్చిందని

మిగతా 2 లో..

# లొంగిపోయిన మావోయిస్టు వెంకటయ్య

**మద్దూర్/దూళ్మిట్ట మేజర్ న్యూస్...**



దూళ్మిట్ట మండలంలోని కూటికల్ గ్రామానికి చెందిన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు కొంకటి వెంకటయ్య అలియాస్ శివన్న శుక్రవారం రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మావోయిస్టులతో కలిసి లొంగిపోయారు. గ్రామానికి చెందిన కొంకటి లచ్చవ ఓజలయ్య చిన్న కుమారుడు వెంకటయ్య దూళ్మిట్ట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నాడు.

మిగతా 2 లో..

# కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి

**మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డును బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్

మిగతా 2 లో..

# జవాబుదారితనం లేని ప్రభుత్వ అధికారి.

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**



మండల పరిధిలో ఎలాంటి లైసెన్స్ లేకుండా విచ్చలవిడిగా వైన్స్ ల వద్ద సిట్టింగులు , కల్తీ కల్లు ఏరులై పారుతుందంటూ ప్రజల ద్వారా వస్తున్న ఆరోపణల పై వివరణ కోసం శుక్రవారం రోజున మిరుదొడ్డి ఎక్సైజ్ సీఐ కి ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడం,

మిగతా 2 లో..

# స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్!

## హైకోర్టు స్టేతో ఆశావహుల కలలు ఆవిరి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి ఒక్కసారిగా నిలిచిపోయింది ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ కారణంగా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసినా, హైకోర్టు స్టే ఆర్డర్‌తో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో మండల, గ్రామ స్థాయిలో పోటీకి సిద్ధమవుతున్న నాయకులందరి ఆశలు ఆవిరయ్యాయి.

సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను ఉల్లంఘించిన రిజర్వేషన్లు

సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రిజర్వేషన్లు మొత్తం 50% దాటరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం వివాదాస్పదమైంది. ఈ నిర్ణయంపై కొంతమంది హైకోర్టును

మిగతా 2 లో..

# హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 10) :**

హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండలాలు హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేటలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి తో కలిసి




మిగతా 2 లో..

# కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి



(మొదటి పేజీ తరువాయి..)

మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరు గారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారనీ ఆరోపించారు. హౌస్ అరెస్టులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదనీ , ఎన్ని అరెస్టులు చేసిన, కేసులు పెట్టిన కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. కాగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులోనీ వివరాలను వివరించాలని దిశ నిర్దేశం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారు, అదే ఇవాళ నిజమైందన్నారు. ఎకరానికి రూ.15,000 ఇస్తామన్న హామీ ఏమైంది? అది బాకీ, రూ.2 లక్షల రుణమాఫీ ఊసేలేదు, అది బాకీ, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి చేతులెత్తేశారు,అది కూడా బాకీనే. ఇవన్నీ బాకీ కాదా?" అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల హామీ బాకీ. నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ప్రతి నిరుద్యోగికి వేలల్లో బాకీ పడింది. ఈ మోసానికి కాంగ్రెస్ ఏం సమాధానం చెప్తుంది? "మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు,నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పినరు బాకీ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లైన ఆడబిడ్డలకు తులం చొప్పున బంగారం బాకీ అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, విశ్వం, మాయ. మల్లేశం, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్ లింగారెడ్డి, మెదక్ హవేలీఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నాయకులు ప్రభు రెడ్డి, కిష్టయ్య, ఎలక్షన్ రెడ్డి,ఇస్మాయిల్, బట్టి. ఉదయ్, సాంబశివరావు, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి నారాయణ, ప్రభాకర్ రాములు, బాలయ్య, మోహన్, మండల నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు

# హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే సిద్దిపేట,ఎల్కతుర్తి పనుల్లో వేగం పెంచాలని బస్వాపూర్, పందిల్ల వద్ద భూ సేకరణ రెవెన్యూ అధికారులు అందిస్తారని నిర్ణిత కాల వ్యవధిలోపు పూర్తి చెయ్యాలన్నారు. అర్అండ్ బి హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ పనులలో ఎలక్ట్రికల్ లైన్ షిఫ్టింగ్, ట్రీ కటింగ్ వేగం పెంచాలని తెలిపారు. కోహెడ నుండి సముద్రాల రోడ్ నిర్మాణం పూర్తి రోడ్ సేఫ్టీ మెథడ్స్ సైన్ బోర్డ్ సైతం పెట్టాలని తెలిపారు. హుస్నాబాద్ నుండి రామవరం 11.6 కిలోమీటర్ల రోడ్ నిర్మాణంలో 7.8 కిలోమీటర్ల ప్రోగ్రెస్ లో ఉందని మిగతా వాటిలో తాడిచెట్ల కట్టింగ్, మిషన్ భగీరథ పైప్ లైన్, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. అంతకపేట నుండి కొత్తకొండ రోడ్ పనులు,న్యాక్ బిల్డింగ్ కోసం రెవెన్యూ అధికారులు భూ సేకరణ చేసి ఇంజనీర్ అధికారులకు అప్పగించాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో గ్రామపంచాయతీ భవనాలు పొట్లపల్లి, బల్లు నాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి గ్రామాలకు భూ సేకరణ కోసం ఆయా తహసిల్దార్ ఎంపీడీవో ఇంజనీర్ జాయింట్ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అలాగే రెవెన్యూ అధికారులు భూ సేకరణ చేసి ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించాలని నిర్మాణంలో ఉన్న జిపి భవన పనులు వేగంగా పూర్తి చెయ్యాలన్నారు. అంగన్వాడి సెంటర్ల కోసం భూమి లేని గ్రామాల్లో పాఠశాల ప్రాంగణంలో స్థలం సేకరణ చెయ్యాలని భూమి ఉన్న గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఎంపిడిఓ, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్ సెంటర్ భవనాలు పిఎచ్సి మైనర్ రిపేర్లు పూర్తి చెయ్యాలని మున్సిపల్ సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నిర్ణిత కాలంలో పూర్తి చెయ్యాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జంక్షన్ల అభివృద్ధి, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులలో వేగం పెంచాలని ఇందిరమ్మ ఇళ్లు 100% గ్రౌండింగ్ కావాలని నిర్మాణంలో ఉన్న ఇల్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలకు చెప్పారు. పేమెంట్స్ లో ఎక్కడ కూడా పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేవరకు పర్యవేక్షణ చెయ్యాలని మున్సిపల్ లో సైతం ఇందిరమ్మ ఇళ్లలో పురోగతి తీసుకురావాలని కమిషనర్ ను ఆదేశించారు. వ్యవసాయ శాఖ పంట నమోదు ప్రక్రియ 100% చెయ్యాలని యాసంగి విత్తనాలు పంపిణీ ప్రక్రియ వచ్చే నెలనుండి మొదలు పెట్టాలని ఆయిల్ ఫామ్ సాగు కోసం మీకు నిర్దేశించిన లక్ష్యాన్ని రైతులను ప్రోత్సహించడం ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

# లొంగిపోయిన మావోయిస్టు వెంకటయ్య

(మొదటి పేజీ తరువాయి..)




1990లో తన 19వ సంవత్సరాల సమయంలో వెంకటయ్య అప్పటి చేర్యాల పీపుల్స్ వార్ దళ కమాండర్ బాలన్న ప్రోత్సాహంతో పీపుల్స్ వార్ లో చేరడం జరిగింది. వెంకటయ్య పీపుల్స్ వార్ లో చేర్యాల దళంలో దళ సభ్యుడుగా ప్రస్తానాని ప్రారంభించి మహదేవపూర్ లో జిల్లా కమిటీ సభ్యుడిగా చతిస్గడ్ లో మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎదుగుతూ దళంలో దళ సభ్యుడి ప్రస్తావాన్ని ప్రారంభించారు మహాదేవపూర్ జిల్లా కమిటీ సభ్యుడిగా చత్తీస్గడ్ లో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఎదిగారు. అజ్ఞాతంలోకి కోడి మంజుల ని సహచర మావోయిస్టు వివాహం చేసుకున్నారు. తాను ఇంకా తేడాది వరంగల్ లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. అప్పట్లో వెంకటాయపై ఐదు లక్షల రివార్డును ప్రకటించింది. వెంకటయ్య తల్లిదండ్రులు మృతి చెందిన సమయంలో కూడా తన స్వగ్రామానికి రాలేదని గ్రామస్తులు తెలిపారు. అనారోగ్యంతో పాటు వివిధ కారణాలతో వెంకటయ్య పోలీసులకు నింగి పోవడంతో ఆయన స్వగ్రాంలో గ్రామస్తులు బంధువులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# అనుమతులకు మించి . భూగర్భ జలాల దోపిడి

(మొదటి పేజీ తరువాయి..)

స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఒక పర్మిట్ నాలుగు వెండర్లు!**

మల్లేపల్లి గ్రామ శివారులో దాదాపు 12 వాటర్ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ప్రతి ప్లాంట్‌కు ఒకే పర్మిట్ ఉండాల్సిన చోట, కొందరు యజమానులు మూడు, నాలుగు పేర్లతో వేర్వేరు వెండర్ల పేర్లపై ట్యాంకర్లను నడుపుతున్నారు.

వ్యవసాయ బోర్లు, వ్యక్తిగత బోర్ల నుండి నీటిని తీసుకుని ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పేరుతో బాటిళ్లలో నింపి విక్రయిస్తున్నారు. కొందరు బల్క్ వాటర్ సప్లై లైసెన్స్ లేకుండానే ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు, నీటిని సరఫరా చేస్తున్నారు.

**మీటర్లు లేని వాటర్ ప్లాంట్లు పర్యవేక్షణ ఎక్కడ?**

ప్రభుత్వ నియమాల ప్రకారం ప్రతి ప్లాంట్ వద్ద మీటర్ వ్యవస్థ తప్పనిసరి. రోజుకు ఎన్ని లీటర్ల నీరు తీసుకుంటున్నారో రికార్డు ఉండాలి. ఏ ప్లాంట్‌లోనూ మీటర్ లేదు. ఎన్ని బోర్లు, ఎంత నీరు తీసుకుంటున్నారో ఎవరూ చెక్ చేయడం లేదు. రెవెన్యూ, గ్రౌండ్ వాటర్ అధికారులు ఈ దందా కళ్లముందే జరుగుతున్నా చూసీ చూడనట్టే వ్యవహరిస్తున్నారు.

**వ్యవసాయ భూముల్లోనే వాటర్ ప్లాంట్లు**

ప్రమాణాలు ప్రకారం ఇలాంటి ప్లాంట్లు ఇండస్ట్రియల్ జోన్లో మాత్రమే ఉండాలి. కానీ ఇక్కడ ఎక్కువగా ప్లాంట్లు వ్యవసాయ భూముల్లోనే ఏర్పాటు చేశారు. తాత్కాలిక పర్మిట్లపై భారీ నీటి సరఫరా వ్యవస్థను నడుపుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి..)

ఆశ్రయించడంతో వాదోపవాదాలు మొదలయ్యాయి. హైకోర్టు తాత్కాలికంగా ఎన్నికలపై స్టే విధించడంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా చల్లారిపోయింది.

***దసరా వేళ గ్రామాల్లో ప్రచార జోష్ ఒక్కసారిగా సైలెంట్***

దసరా పండుగ నేపథ్యంలో గ్రామాల్లో అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారం చేపట్టారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ పదవుల కోసం ప్రచారంలోకి దిగిన అభ్యర్థులు ప్రచార ఖర్చులు పెట్టి, దావతులు ఇచ్చి, ప్రజల మద్దతు సంపాదించడానికి శ్రమించారు. కానీ హైకోర్టు స్టేతో ఒక్కసారిగా వారి కలలు నీరయ్యాయి. "ఎన్నికలు రానున్నాయనుకుని మనం ఖర్చు పెట్టాం, ఇప్పుడు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో కూడా తెలియని పరిస్థితి"

***కోర్టు తీర్పు వరకు రాజకీయ సైలెన్స్***

హైకోర్టు తీర్పు వెలువడే వరకు రాజకీయ వాతావరణం నిశ్శబ్దంగా మారింది. ఎవరికి ఏ రిజర్వేషన్ వర్తిస్తుందో, ఇప్పటి రిజర్వేషన్లు కొనసాగుతాయో లేక కొత్త జాబితా వస్తుందో అన్న సందేహంలో స్థానిక నాయకులు సైలెంట్ అయ్యారు. పార్టీ ప్రధాన నేతలు కూడా తాత్కాలికంగా స్పందన ఇవ్వకుండా పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

***గ్రామీణ నాయకుల ఆవేదన***

గ్రామీణ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పెద్ద స్థాయి నాయకులు పదవులు, అధికారాలు కాపాడుకునే రాజకీయాలు ఆడుతుంటే, . గ్రామీణ నాయకుల ఉత్సాహం తగ్గిపోతోందని విశ్లేషకులు అంటున్నారు.

***ఎప్పుడు ఎన్నికలు అనిశ్చితి ముసురుకుంది***

హైకోర్టు తీర్పు, తర్వాతే ఎన్నికల తేదీలు స్పష్టత వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో, ఏ రిజర్వేషన్ విధానం అమలులోకి వస్తుందో అన్నదానిపై సందేహాలే

# జవాబుదారితనం లేని ప్రభుత్వ అధికారి.

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయానికి వెళ్ళినా అందుబాటులో లేకపోవడం విశేషం.ఎన్ని గంటలకు వస్తారో ఎన్ని గంటలకు వెళ్తారో అంతా దైవాదీణం. సీఐ స్పందిస్తలేదని జిల్లా ఎక్సైజ్ అధికారులకు సైతం ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన పలితం శూన్యం.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ జవాబుదారితనం వహించ వలసిన అధికారులు నిర్లక్ష్యం వహించడం దారుణం.మండలంలో ఎన్ని టీ ఎఫ్ టి లైసెన్సులు, ఎన్ని సొసైటీ లైసెన్సులు ఉన్నాయో అంతా గందరగోళంగా ఉంది.విచ్చల విడిగా దర్జాగా వైన్ షాప్ ల ముందే సిట్టింగులు చేసినా అడిగే నాథుడే లేదు.వీటికి అన్నింటికి బాధ్యత వహించ వలసిన ఎక్సైజ్ అధికారులు చోద్యం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

## నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల ఎస్ఐ నవీన్.



**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల మండలం కడవేర్గు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల ఎస్ఐ నవీన్.ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే డయల్ 100 స్థానిక పోలీసులకు లేదంటే సిద్దిపేట షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాజమణి, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుళ్లు బాబు, కృష్ణ, మరియు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్



## రాంపూర్ క్రాసింగ్ వద్ద ధర్నా

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు పై హై కోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ నంగునూరు మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బంద్ నిర్వహించారు. మండల కేంద్రమైన నంగునూరుతో పాటు మగ్దూంపూర్, జే పీ తండా తదితర గ్రామాల్లో పాఠశాలలను బహిష్కరించారు. వ్యాపార వాణిజ్య సంస్థలను మూసివేశారు. నంగునూరులో బీసీ యువజన సంఘాల ఆధ్వర్యంలో నంగునూరు వర్తక, వాణిజ్య దుకాణాలతో పాటు హెటళ్ళు, విద్యాసంస్థలు బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గోనేపల్లి శివ ప్రసాద్ గౌడ్, నరేష్, కొండిల్ల రాజు, రచ్చ సిద్ధు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మగ్దుంపూర్ లో నిర్వహించిన ఈ బంద్ లో వాసర యాదమల్లు, మంత్రి కొమురయ్య, జాప నర్సింలు, బట్ట కరుణాకర్, జాప రమేశ్, గంగరబోయిన రాకేశ్, కొత్వాల్ రాజు, అచ్చిన హరికిషన్, ఉప్పల కృష్ణమాచారి పాల్గొన్నారు. జేపీ తండా వాసులు రాంపూర్ క్రాసింగ్ వద్ద రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు ధర్నా చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ 42 శాతం బిల్లును చట్టబద్ధత చేసి ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా బిక్షపతి నాయక్, బీసీ నాయకులు భాస్కర్ ఆంజనేయులు, భరత్, నర్సింలు, రాజ్ కుమార్, శేఖర్, పర్శరాములు, శ్రీనివాస్ యాదగిరి, గణేశ్, సురేశ్, నరేశ్, సాయి రాకేశ్, కృష్ణమూర్తి, నరేశ్, శివ, చంద్రం, గణేశ్, పిట్టల భరత్, శివ, నర్సింహులు, యాదగిరి, రాకేశ్ ,కనక చారి, మల్లేశ్ చందు, నర్సింలు, రాజేందర్, సంతు, స్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ వీడ్కోలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో 44 సంవత్సరాలుగా గ్రామీణ డాగ్ సేవక్ గా సేవలందించిన వై. అంజయ్య, శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ స్టాఫ్ సభ్యులు ఆయన ను శాలువ పూలదండతో సన్మానించారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరిఅని విధి నిర్వహణలో నాకు సహకరించిన నాతోటి ఉద్యోగస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పిఎఫ్ రాజు,కొండల్ రెడ్డి, బాబు, కృష్ణ ,భూపతిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్,నిర్మల,లక్ష్మీనారాయణ, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట విజ్ఞాన్ మాడల్ పాఠశాలలో 29వ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలు.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**




సదాశివపేట విజ్ఞాన్ మోడల్ పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 విభాగంలో కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పోటీలకు నిర్వాహకులుగా పిడి సతీష్ గౌడ్ నిర్వహించగా, ఈ పోటీలకు అబ్జర్వ్ లు గా పీడీలు రాజశేఖర్ అమృత్ చందర్ ప్రశాంత్ గౌడ్ నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి సుమారు 250 మంది బాలబాలికలు కరాటే పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలకు రిఫరల్ గా ఇంటర్నేషనల్ రిఫర్ సి చందర్ మోహర్ సంగారెడ్డి మరియు కె శంకర్ గౌడ్ మాస్టర్ సదాశివపేట, మెదక్ కు చెందిన నాగేష్ ఈ పోటీలకు జడ్జిగా మహేష్ దత్తాత్రేయ చారి దినకర్ మల్లేశం రంజిత్ సిద్దు స్వామి సమీర్ భాగ్యరాజ్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి 24 మంది పాల్గొనడం జరుగుతుంది.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక ప్రధాన గ్రామదేవత అయిన బొడ్రాయి (నాభిశిల భూలక్ష్మి) అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పునఃప్రతిష్ఠా సందర్భంగా పలు శాస్త్రోక్త పూజలు హోమాలు ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా సద్గురు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు స్వయంగా హాజరై యంత్రస్పర్శన జపోధన వంటి పవిత్ర కర్మలను నిర్వహించి భక్తులకు అనుగ్రహమిచ్చారు. స్వామివారి ప్రవచనం శ్రోతలను ఆధ్యాత్మికంగా పరవశింపజేసింది. ఈ మహోత్సవానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య తో కలిసి హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ స్వామివారి అనుగ్రహ భాషణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా నోటిఫికేషన్ జారీ చేయడం కుట్ర పూరితం




**మేజర్ న్యూస్, నంగునూరు:-**
బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయించారని బీఆర్ఎస్ పార్టీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్దిపేట నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేముల వెంకటరెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, రైతు బంధు సమితి మండల మాజీ చైర్మన్ బద్దిపడగ కిష్టారెడ్డి తదితరులు ఆరోపించారు. శుక్రవారం వారు నంగునూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల జీవో 9 కు చట్టబద్ధత లేదని తెలిసి నోటిఫికేషన్ జారీ చేయడం బీసీలను మోసగించడమేనన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ జీవో 9పేరిట బీసీలను నమ్మించి గొంతు కోసే ప్రయత్నాలు చేయడం తగదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానం కేవలం డ్రామా అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అఖిల పక్షంతో కలిసి ప్రధానమంత్రిని ఎందుకు కలువ లేదని ప్రశ్నించారు. బీసీల పట్ల ప్రభుత్వం ఎంత చులకన భావంతో ఉందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చున్నారు. జీవో 9 అమలు కాదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడిందని, అసెంబ్లీలో మాజీ మంత్రి హరీశ్ రావు ఈ విషయాన్ని చెప్పినా, నాటకానికి శ్రీకారం చుట్టడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక పక్కదారి పట్టించేందుకు ఈ నాటకం ఆడుతున్నారని వారు ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుంటే బీఆర్ఎస్ పోరాడుతుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో పల్లెలు అద్భుతంగా ఉండేవని, కానీ కాంగ్రెస్ వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, వీరయ్య గౌడ్, చెలికాని మల్లేశం, రంగు రాజు గౌడ్, వేణు చక్రవర్తి, చిన్న మల్లయ్య, ఆనందం, కనకయ్య పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా నోటిఫికేషన్ జారీ చేయడం కుట్ర పూరితం



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయించారని బీఆర్ఎస్ పార్టీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్దిపేట నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేముల వెంకటరెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, రైతు బంధు సమితి మండల మాజీ చైర్మన్ బద్దిపడగ కిష్టారెడ్డి తదితరులు ఆరోపించారు. శుక్రవారం వారు నంగునూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల జీవో 9 కు చట్టబద్ధత లేదని తెలిసి నోటిఫికేషన్ జారీ చేయడం బీసీలను మోసగించడమేనన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ జీవో 9పేరిట బీసీలను నమ్మించి గొంతు కోసే ప్రయత్నాలు చేయడం తగదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానం కేవలం డ్రామా అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అఖిల పక్షంతో కలిసి ప్రధానమంత్రిని ఎందుకు కలువ లేదని ప్రశ్నించారు. బీసీల పట్ల ప్రభుత్వం ఎంత చులకన భావంతో ఉందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చున్నారు. జీవో 9 అమలు కాదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడిందని, అసెంబ్లీలో మాజీ మంత్రి హరీశ్ రావు ఈ విషయాన్ని చెప్పినా, నాటకానికి శ్రీకారం చుట్టడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక పక్కదారి పట్టించేందుకు ఈ నాటకం ఆడుతున్నారని వారు ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుంటే బీఆర్ఎస్ పోరాడుతుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో పల్లెలు అద్భుతంగా ఉండేవని, కానీ కాంగ్రెస్ వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, వీరయ్య గౌడ్, చెలికాని మల్లేశం, రంగు రాజు గౌడ్, వేణు చక్రవర్తి, చిన్న మల్లయ్య, ఆనందం, కనకయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

**హుస్నాబాద్, మేజర్ న్యూస్,**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు గురువారం హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల ఏడవ తేదిన మధ్యాహ్నం 12:30 గంటలకు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చిట్టంపల్లి సురేష్, అనునతడు వచ్చి డ్యూటీలో ఉన్న డాక్టర్స్ ను సిబ్బందిని బూతులు అనడంతో పాటు అసభ్యంగా ప్రవర్తించి విధులకు ఆటంకపరిచాడని,డాక్టర్ల యొక్క ఫోటోలు సోషల్ మీడియా లో అప్లోడ్ చేసి చెడుగా మాట్లాడినాడని ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పై నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు. అనంతరం ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకపరిచిన,భౌతిక దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత లక్ష్యాలను చేధించాలి


**ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె రవీందర్ రెడ్డి**




**మేజర్ న్యూస్, నంగునూరు:-**
విద్యార్థులకు ఇంటర్ కీలక దశ అని ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె.రవీందర్ రెడ్డి చెప్పారు.నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రధానాచార్యుడు కె.శివకోటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా తగిన కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కార్పొరేట్ కళాశాల కంటే నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని చెప్పారు. ఉన్నత చదువులు చదివి టీజీఎస్పీఎస్ ద్వారా ఎంపికైన అధ్యాపకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలని చెప్పారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా అధ్యాపకులు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. వచ్చే వార్షిక ఇంటర్నెట్ ఫలితాల్లో జిల్లాలో నంగునూరు మండలం ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు జ్యోతి, బీమ్ రావు, భరత్, కవిత, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ నీటి సమస్యపై చర్యలు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసిన ఆవుల రాజిరెడ్డి :

**కొల్చారం మేజర్ న్యూస్......**
ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గానికి తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా, ఆవుల రాజిరెడ్డి గోదావరి జలాలను కోమటిబండ ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా శివ్వంపేట సంప్‌కు మళ్లించి, నియోజకవర్గానికి తక్షణమే నీటి సరఫరా ప్రారంభించాలని మంత్రివర్యులను కోరారు. మంత్రివర్యులు వెంటనే స్పందించి, మూడు నుండి నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఇంజనీర్–ఇన్–చీఫ్ (ఈ న్ సి) కృపాకర్ రెడ్డి కి ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఊరటనిచ్చే అవకాశం ఉందని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్న.



# హుస్నాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక పర్యటన



**హుస్నాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) :** జిల్లాలోని హుస్నాబాద్ మండలంలో పందిల్ల స్టేజి వద్ద గల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టమాటా పప్పు, పచ్చి పులుసు, గుడ్డు మాత్రమే వండారని పిల్లలకు పచ్చి పులుసు పెడుతూ అనారోగ్యానికి గురిచేస్తారా అని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త కామన్ డైట్ మెనూ వాడకుండా ఇష్టానుసారంగా పెడతారా అని ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు.పిల్లలకు మెనూ ప్రకారం పెట్టలేదని యాక్షన్ తీసుకోవాలని డిఈఓకీ ఫోన్ ద్వారా ఆదేశించారు. తక్కువ మంది పిల్లలు వచ్చారని కూరగాయలు దొరకట్లేదని సాకులు చెబితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజన పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు మండలంలోని పందిళ్ల గ్రామ అంగన్వాడి సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి పిల్లలకు అందించే సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లలకు సాంబారు గుడ్డు పెట్టినట్లు ఆయా కలెక్టర్ కి తెలిపారు. పిల్లలను ఆప్యాయంగా పలకరించారు. పిల్లలకు అందించే స్నాక్స్ టేస్ట్ చేశారు. రోజు సరిపడినన్ని పెట్టాలని ఆయాను ఆదేశించారు. బాలింతలకు అందించే బాలమృతం ఇతర సరుకులను చెక్ చేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని బస్తీ దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.మెడికల్ ఆఫీసర్ డిప్యూటేషన్ రద్దు వల్ల వెళ్ళారని డాక్టర్ లేక వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. డాక్టరు వచ్చేలా చూస్తానని రోగులకు మాత్రం ఓపికగా వైద్యం చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.



# బీసీ లా రిజర్వేషన్ 42శాతం వెంటనే అమలు చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్

ఈరోజు తొగట మండల కేంద్రంలో అన్ని పార్టీలకు సంబంధించిన బీసీ నాయకులు సమావేశమై 42 శాతం బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు కామారెడ్డి ఎలక్షన్ లో బిసి లకు 42 శాతం డిక్లరేషన్ చేస్తామని అన్నారు కానీ నేటికీ అది అమలు కాలేదని బీసీల రిజర్వేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి అడ్డుకున్నారు అన్నారు. స్వతంత్రం వచ్చినా నాటి నుండి నేటి వరకు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధుల నుండి ముఖ్యమంత్రి పదవుల వరకు కూడా అగ్రవర్ణాలే అనుభవిస్తున్నారని అన్నారు. జనాభా ప్రతిపాదికను బట్టి అగ్రవర్ణాలకు కూడా 10 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని బీసీ నాయకులు అన్నారు. కొద్ది శాతం ఉన్న అగ్రవర్గాలు 90% ప్రజాప్రతినిధులుగా మీరే అనుభవిస్తున్నారని ఇకనుండి అగ్నవర్గాల ఆటలు చెల్లయని రాబోయే రోజుల్లో బీసీల రాజ్యాధికారం వస్తుందని అన్నారు. అగ్రవర్గాలు బీసీల రిజర్వేషన్ల 42 శాతాన్ని అడ్డుకుంటే రాబోయే రోజుల్లో అగ్రవర్గాలకు పుట్టగతులు ఉండవు అని అన్నారు. తెలంగాణ ఉద్యమం కన్నా బీసీల ఉద్యమం చాలా ఉధృతంగా ఉంటాయని అగ్రవర్గాలను ప్రతి గ్రామంలో తిరగనియ్యమని బీసీ నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ 42 శాతానికి అమలు చేస్తూ బీసీలకు సహకరించాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తే అగ్రవర్గాలకు ఆటలు చెల్లవని కుట్రతో బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో %+ఖూా% జిల్లా అధ్యక్షులు పాతుకుల వెంకటేశం. సిరినేని గోవర్ధన్. చిక్కుడు చంద్రం ముదిరాజ్. గొడుగు ఐలయ్య ముదిరాజ్. కురుమ యాదగిరి.ఐలగొండ చంద్రశేఖర్ గౌడ్. తగరం అశోక్. చిక్కుడు బాలమల్లు. ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్. ప్రసాద్. మొదలైన వారు పాల్గొన్నారు



# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి తండాలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...తండాకు చెందిన కేతావత్ విజయ్ కుమార్(32) మార్కెటింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కాగా గత రెండు రోజులుగా దిగులుగా ఉంటున్నాడు.పని నిమిత్తం గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించ లేదు.దీంతో చుట్టూ పక్కల వెతికారు.శుక్రవారం ఉదయం వెతుకుతుండగా తండా సమీపంలో అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు.పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి రామ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం..




**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంతో పాటు నస్కల్, నందిగామ,రాంపూర్ కల్వకుంట,చల్మెడ,నార్లపూర్, గ్రామాలలోని హై స్కూల్ విద్యార్థులకు పోలీస్ శాఖ మరియు ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, ఎంఈఓ యాదగిరి హాజరయ్యారు. ఈ వ్యాచరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ, బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరాజా గౌడ్ ,మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ వారి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ ఉరుకుల పరుగుల జీవితాలలో మంచి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఉదయం వాకింగ్,రన్నింగ్, వ్యాయామం ఎంతో ముఖ్యమన్నారు. గ్రామస్తులందరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు వాకర్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్నటువంటి కార్యక్రమాలను అభినందించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతినెల ఆరోగ్యపరమైన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం వాకర్ అసోసియేషన్ సభ్యులు రామాయంపేటసిఐ, ఎంఈఓ,ఎస్ఐ,లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ టీం సభ్యులు జిపి స్వామి,జీడి తిరుపతి గౌడ్, నాయిని వెంకటేశం, చీకోటి వెంకటేశం,వినయ్ గౌడ్,బట్ట మహేష్,గుడ్ల శ్రీకాంత్, శెనగపల్లితిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# ఓటు చోరీకి పాల్పడి దేశంలో బిజెపి గద్దెనెక్కింది ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం భారతదేశంలో బీజేపీ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అయితే బలంగా ఉందో ఆ ప్రాంతాల్లో బీజేపీ పార్టీ ఓట్ చోరీ కి పాల్పడి అధికారం గద్దెనెక్కిందని ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వం పై ఓట్ చోరీ పై పోరాటం బిజెపి పార్టీ చేస్తున్న మోసాలు గ్రామ గ్రామానికి చేరాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణకు ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారం అడ్డం పెట్టుకొని కేంద్ర ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఇక్కడైతే బలంగా ఉందో బడుగు బలహీన వర్గాల ఓట్లను తొలగించి బహు బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని భావించిన బిజెపి పార్టీ వాళ్ల ఓట్లను తొలగించి అధికార గద్దెనెక్కిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు

కర్ణాటక రాష్ట్రంలో ఒకే ఇంటి నంబర్ తో ఒకే ఇంట్లో 80 నకిలీ ఓట్లను తయారు చేశారని ఇలాంటివి కేవలం కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో బిజెపి పార్టీ ఇలానే చేసిందని ఎమ్మెల్యే అన్నారు

నా,ఖేడ్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి హరీష్ రావు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ యొక్క పదివేల ఓట్లను తొలగించి అధికారం అడ్డుపెట్టుకొని ఉప ఎన్నికల్లో విజయం సాధించారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆరోపించారు ఈ సంతకాలను అక్టోబర్ 15 లోపల ఏఐసీసీ కేంద్రానికి పంపాలని కావున గ్రామ గ్రామంలో ప్రతి వార్డులలో సంతక సేకరణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ నాయకులు రమేష్ చౌహాన్ మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు, బీసీ సెల్ ఎస్సీ సెల్ ఎస్సీ సెల్ మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంతక సేకరణ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదలకు ఎల్ ఓసీ బాండ్ వరం

## రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి




**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ : ౧**

నిరుపేదలకు ఎల్ఓసీ, సీఎంఆర్ఎఫ్ పథకం వరంలాంటిందని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా , రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిల సహకారంతో న్యాల్కల్ మండలం చాల్కి గ్రామానికి చెందిన మొహమ్మద్ గౌసియా బేగంకు మంజూరైన రూ. 2లక్షల 50 వేల ఎల్ఓసీ బాండ్ ను శుక్రవారం నాడు రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించేందుకు సీఎంఆర్ ఎఫ్, ఎల్ఓసీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అందుకు అర్హులైన వారందరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, కోమటి రెడ్డి, రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డిలకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు భీమయ్య, వెంకట్ రెడ్డి, అశ్విన్ పాటిల్, ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి ఎద్దు మృతి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



విద్యుదాఘాతానికి ఎద్దు మృతి చెందిన సంఘటన ముంగి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఇందుకు సంబంధించిన బాధిత రైతు నిరంజన్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగా గ్రామ శివారులోని మేత మేసేందుకు తీసుకెళ్ళాను. అయితే పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు తెగి పడి ఉన్నాయి. అది గమనించిన ఎద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్టు రైతు తెలిపాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. లక్ష ఉంటుందని తెలిపాడు. ఎద్దు మృతి చెందడంతో తనకు వ్యవసాయ పనులు చేసేందుకు ఇబ్బంది అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు రైతు.

# పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన సమావేశం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం, గడ్డపోతారం, బొల్లారం మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి అవగాహన సమావేశాలను డాక్టర్లు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి కార్యక్రమం పై పలు సూచనలు చేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. అవసరమైతే ఇంటింటికి వెళ్లి బూతుల వద్ద చిన్నపిల్లలకి చుక్కలు వేయాలన్నారు. పోలియో నివారణ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సంపూర్ణంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు కొనసాగనున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కోమలి, నిర్మలారెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి రవాణాపై రెవెన్యూ అధికారులకు రైతుల ఫిర్యాదు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ శివారులోని సర్వే నెంబర్ 1 భూ బాధితులు శుక్రవారం తాసిల్దార్ దేవదాసును కలిసి అక్రమ మట్టి రవాణాపై ఫిర్యాదు చేశారు.గత 20 రోజులుగా తమ భూముల్లోంచి ఆయా గ్రామాలకు పరిశ్రమలకు అక్రమంగా మట్టి తరలిస్తున్న అక్రమాకులపై ఫిర్యాదు చేసిన రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే ఆర్డర్ నేపథ్యంలో అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా మట్టి రవాణా చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. భూముల విషయంలో తమకు న్యాయం జరిగే వరకూ అక్రమ మట్టి రవాణా నిలిపివేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ పల్లి లోని మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతులు ప్రారంభించాలి




**తూప్రాన్: మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పదో వార్డు, వెంకటాపూర్ గ్రామ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు శుభ్రమైన తాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో ఒక ప్రైవేట్ కంపెనీ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం మిషనరీ దెబ్బతినడం వలన పనిచేయకుండా ఉంది. ఈ కారణంగా గ్రామ ప్రజలు బోర్లు, చెరువుల నీటిని వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా గ్రామంలో విషజ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలన్న డిమాండ్‌తో బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజల తరఫున శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ప్లాంట్ మిషనరీ మరమ్మత్తులకు అవసరమైన నిధులు మంజూరు చేసి, వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించాలనే విజ్ఞప్తి ఆయన చేస్తూ మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి రాజిరెడ్డి, బాబు, ఎల్లారెడ్డి, సిద్ధ గౌడ్, సత్యనారాయణ, నాగేందర్ రెడ్డి, బాబుగౌడ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే బ్రాహ్మణపల్లి ఎంపీటీసీగా పోటీ చేస్తా గొల్లపల్లి కృష్ణ గౌడ్

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**



నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్ లు నాపై దయతలిచి నమ్మకంతో కాంగ్రెస్ బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ టికెట్ ఇస్తే గెలుస్తానని కృష్ణ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్తున్నాయని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డ్ ఉచిత కరెంట్ గృహలక్ష్మి తదితర కార్యక్రమాలు నన్ను గెలిపిస్తాయని ఆయన కోరారు బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ టికెట్ కృష్ణ గౌడ్ కి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు

# రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం

## రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసి సెల్ కార్యదర్శి గుల్గారి జనార్ధన్



**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగకుండా బిసిలకు దక్కాల్సిన 42 పర్సెంట్ రిజర్వేషన్ అమలును అడ్డుకోవడం దుర్మార్గమని అడ్డంకిగా మారిన బిజెపి,బీఆర్ యస్,లను క్షమించకూడదని రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి సెల్ ప్రధాన కార్యదర్శి జి జనార్ధన్ అన్నారురాష్ట్ర అసెంబ్లీలో, మరియు శాసనమండలి లో ఎందుకు వ్యతిరేకించలేదని ఆయన విమర్శించారురాజ్యాంగ బద్దంగా బిల్లును గవర్నర్ గారికి పంపిస్తే 90 రోజుల వ్యవధిలో ఎదో ఒక నిర్ణయం ప్రకటించాలి లేదా! తిరిగి పంపించాలి అలా కాకుండా ఆయన దగ్గరనె ఉండడం అడ్డంకి కాదా! ఆతర్వాత రెండవ సారి పంపిస్తే అలాగే జరిగింది ఇది బిజెపి బీఆర్ యస్ ల కుట్రపూరిత రాజకీయం కాదా రెండు నాల్కల ధోరణి అవలంబించడం ప్రజలు గమనిస్తున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి ని బద్ నామ్ చేయడం కొరకు పని కట్టుకొని బురద చల్లడం మంచిది కాదు ప్రజా స్వామ్య బద్దంగా నడుస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసి పబ్బం గడుపు కోవడం మానుకోవాలని ఆయన కోరారు.పట్వారీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి భూములను అస్తవ్యస్తంగా చేసి పేదోడి భూమి పెత్తందార్ల చేతికెల్లె విధంగా చేసిన బిఆర్ యస్ పార్టీది కాదా!మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.200వందల యూనిట్ వరకు విద్యుత్ పంపిణీ ఉచితం.రెండులక్షలవరకు రుణ మాఫీ, రైతు బంధు ఎకరం కు పన్నెండు వేలు . ఐదు వందలకు వంట గ్యాస్, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు.రేషన్ షాపులో సన్న బియ్యం విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో సరళీకృత విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయడం రెండు సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కార్య క్రమాలు చెయడం జీర్ణించుకోలేక పోవడం క్షమించ రాని నేరం.ప్రతి పక్ష పార్టీలు ఇకనైనా బురద చల్లడం మానుకోని ప్రజలతో కలిసి ప్రభుత్వానికి మంచి సూచన లిచ్చి,,పరి పాలనలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు

# త్వరలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు ప్రారంభం



**రామాయంపేట మేజర్ న్యూస్**

త్వరలోనేరామాయంపేట పట్టణం లోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ ఇంజనీర్ నరసింహ చారి మెదక్ జిల్లా డీఈవో రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రామాయంపేట జాతీయ రహదారి 14 21 సర్వే నెంబర్ ను పరిశీలించారు మెదక్ నియోజకవర్గంలోని రామాయపేటలోని అన్ని వర్గాల విద్యార్థులకు అనుకూలంగా ఉండేందుకు కోసం ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభిస్తుందని వారన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు ఈ పాఠశాలతో ఎంతో మంది పిల్లలు విద్యావంతులు కావచ్చు అన్నారు రూ. 200 కోట్లతో నిర్మాణం చేపట్టే ఈ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులను కల్పించడం జరుగుతున్న దన్నారు ఈ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులందరూ అడ్మిషన్ తీసుకోవచ్చు అన్నారు ఈ నెలాఖరులో వీటి పనులను చేపడతామని వారు అన్నారు పాఠశాలలో 2500 మంది విమ విద్యార్థులకు అడ్మిషన్లు ఉంటాయన్నారు ఈ పాఠశాలను సమగ్రవంతంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. విశాలమైన ఈ ప్రాంతంలో 14 21 సర్వేనెంబర్ లో 20 ఎకరాల స్థలాన్ని రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థలం సేకరణ చేయడమే కాకుండా ఇప్పటివరకు పూర్తి సర్వే జరిగిందన్నారు. రామాయంపేట పట్టణ శివారులో ఉన్న కేసీఆర్ కాలనీ వాసులతో పంచనామ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ రామాయంపేట తాసిల్దార్ రజనీకుమారి ఆర్ఐ గౌస్ కెసిఆర్ కాలనీవాసులు తదితరులున్నారు.

# సుహాసిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన (గజిని) వెంకట్ గౌడ్:



మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం కౌడిపల్లి లో వారి నివాసంలో ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొల్చారం మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని), పుల్లబోయిన దుర్గేష్ . ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూగ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ప్రజా పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలకంగా పని చేస్తున్నారాని. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు 42% పిట్ మెంట్ తో పిఆర్ సి. ని అమలు చేయాలి..

## తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఉద్యోగులకు 42% పిట్ మెంట్ తో పిఆర్ సి. ని అమలు చేయాలి అని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాడు మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పరిధిలోని ఏడుపాయల లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గం, తెలంగాణ (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (106) శాఖల ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు.పలు ముఖ్యమైన విషయాలపై విస్తృత మైన చర్చ అనంతరం ఈ క్రింది తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఉద్యోగులకు 42% పిట్ మెంట్ ను ఇచ్చి తెలంగాణ రెండవ పి.ఆర్.సి. (CPS)ని వెంటనే అమలు చేయాలని పెండింగ్ ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని తీర్మానించరు ప్రభుత్వం ప్రకటించిన మేరకు ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం విధి విధానాలను ను వెంటనే అమలు పరచాలి అన్నారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (CPS)ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ (CPS)ను పునరుద్ధరణ చేయాలని ఉద్యోగ గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్సనర్స్ (64) సమస్యల పై సానుకూలంగా స్పందించి (25 డిమాండ్లను కొంత మేరకు పరిష్కరించినందున) రాష్ట్ర ప్రభుత్వానికి కృత్ఙతలు తెలియజేస్తూ, ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది.. ఇంకను కొన్ని శాఖలలో పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలిబీ అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. డీజిల్ ధరలు రెట్టింపు అయినందున కనీసం రూ.50 వేలకు పెంచాలని,జిల్లాల శాఖలు మరియు ఫోరమ్స్ ల ఆఫీసు భవనాలకు సంబంధించి ల్యాండ్ అలాట్ మెంట్ నిర్మాణం తదితర విషయాలపై సత్వరం ప్రాసెస్ చేయవలసిందిగ, 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ లోపుగా పూర్తి స్థాయిలో చేయవలెనని , సెంట్రల్ అసోసియేషన్ కు సంబంధించిన ఈ రోజు వరకు జరిగిన ఆర్టిక ఆర్థిక లావాదేవీలు, జమ, ఖర్చులు బ్యాంక్ స్టేట్ మెంట్ ఆధారంగా ఈ రోజు వరకు నిశితంగా పరిశీలించి, చదివి వినిపించినందున అన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించరు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, సహదేవ్, రామకృష్ణ, గౌడ్, నరహరిరావు, మల్లేశం మెదక్ జిల్లా అధ్యక్షులు విఠల్ కార్యదర్శి నాగభూషణం తోపాటు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణ పాఠం చెప్తారు.



**రామాయంపేట మేజర్ న్యూస్**

బీసీలకు అన్యాయం జరిగేలా హైకోర్టులో ఎన్నికల నిర్వహణ కు స్టే విధించడం దురదృష్టకరమని బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జ్ బజార్ రంజిత్ గౌడ్ అన్నారు. సాధ్యం కానీ జీవోలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్తారని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందనే భయంతో సీఎం రేవంత్ రెడ్డి ఒక కొత్త నాటకానికి తెరలేపినట్టుగా ఉందని ఆరోపించారు. జీవో నెంబర్ 9 కోర్టులో నిలబడదని తెలిసి ఉన్న బీసీ కులాలపై కపట ప్రేమ కురిపిస్తున్నారని. ఇది బీసీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యారని. మహిళలకు బతుకమ్మ చీరలు అందిస్తామని చెప్పి అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికలలో తెలంగాణ ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని గులాబి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

# కొత్తపల్లి సిద్ధరాములు కుటుంబానికి ఆర్థికసాయం గజవాడనాగరాజుఅందజేత

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మున్సిపల్ రెండో వార్డు కోమటిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి సిద్ధరాములు గత కొన్ని సంవత్సరాలు గా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఈ విషయాన్ని నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు తెలుపగా తక్షణం స్పందించిన మైనంపల్లి ఆదేశాల మేరకు టిపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల స్వామి,దేమే యాదగిరి,సరాపు యాదగిరి ఆధ్వర్యంలో గజవాడ నాగరాజు తన సొంత డబ్బులు 50 వేల రూపాయలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి క్వింటాల్ బియ్యం మరియు అదనంగా ఆర్థికసాయం అందిస్తామని హామీ కూడా ఇచ్చారు.ఆయనకు భార్య సాయమ్మ, ముగ్గురు కుమార్తెలు వసంతి,అఖిల,ఐశ్వర్యలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటేష్,ఎనిశెట్టి అశోక్ గుప్తా,సుందర్ సింగ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు ప్రారంభం

**రామాయంపేట మేజర్ న్యూస్**

త్వరలోనేరామాయంపేట పట్టణం లోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ ఇంజనీర్ నరసింహ చారి మెదక్ జిల్లా డీఈవో రాధాకృష్ణ పేర్కొన్నారు. శు క్రవారం రామాయంపేట జాతీయ రహదారి 14 21 సర్వే నెంబర్ ను పరిశీలించారు మెదక్ నియోజకవర్గంలోని రామాయపేటలోని అన్ని వర్గాల విద్యార్థులకు అనుకూలంగా ఉండేందుకు కోసం ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభిస్తుందని వారన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు ఈ పాఠశాలతో ఎంతో మంది పిల్లలు విద్యావంతులు కావచ్చు అన్నారు రూ. 200 కోట్లతో నిర్మాణం చేపట్టే ఈ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులను కల్పించడం జరుగుతున్న దన్నారు ఈ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులందరూ అడ్మిషన్ తీసుకోవచ్చు అన్నారు ఈ నెలాఖరులో వీటి పనులను చేపడతామని వారు అన్నారు పాఠశాలలో 2500 మంది విమ విద్యార్థులకు అడ్మిషన్లు ఉంటాయన్నారు ఈ పాఠశాలను సమగ్రవంతంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. విశాలమైన ఈ ప్రాంతంలో 14 21 సర్వేనెంబర్ లో 20 ఎకరాల స్థలాన్ని రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థలం సేకరణ చేయడమే కాకుండా ఇప్పటివరకు పూర్తి సర్వే జరిగిందన్నారు. రామాయంపేట పట్టణ శివారులో ఉన్న కేసీఆర్ కాలనీ వాసులతో పంచనామ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ రామాయంపేట తాసిల్దార్ రజనీకుమారి ఆర్ఐ గౌస్ కెసిఆర్ కాలనీవాసులు తదితరులున్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కేటాయించాలని మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నంద్యాల బాల్ రెడ్డి,అన్నారు. ఈ సందర్భంగా రైతులు దళారులను నమ్మి మోసపోతున్నారని వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి మండలంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# గుర్తుతెలియని శవం లభ్యం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక మల్కా చెరువులో శుక్రవారం సాయంత్రం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం తేలుతూ కనిపించింది.మృతుడు చమన ఛాయా రంగులో ఉండి, నీలి రంగు ప్యాంట్,నలుపు రంగు డ్రాయర్ ధరించి ఉన్నాడు. ఎడమ చేతిపైన సూర్యుడు బొమ్మని పోలిన పచ్చబొట్టు ని కలిగి ఉన్నాడు.ఎవరు అయిన ఇట్టి వ్యక్తిని గుర్తించినట్టు అయితే, నిజాంపేట్,8712657979, రామయంపేట 8712657933 కి తెలుపగలరని నిజాంపేట ఎస్సై రాజేష్, తెలిపారు.

